W W W.EPAPER.MAHADAILY.COM

# మహా పత్రిక

ఖమ్మం కొత్తగూడెం

13-1-2026





06

## మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ సత్తా చాటాలి

రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో ప్రతి బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త సైనికుడి వలె పనిచేసి పార్టీని గెలిపించుకోవడం ద్వారా సత్తా చాటాలని రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర పిలుపునిచ్చారు.



04

## మంచినీటి సమస్యను పరిష్కరించిన సర్పంచ్

కోయగూడెం గ్రామపంచాయతీ పరిధిలో రహదారి పక్కన ఉన్న ఇళ్లకు గోదావరి నీళ్లు రాకపోవడంతో సర్పంచ్ కుంజా కొండమ్మ దృష్టికి గ్రామస్తులు సోమవారం తీసుకెళ్లారు. తక్షణమే స్పందించిన సర్పంచ్ సెక్రెటరీ శ్రీకాంత్ తో కలిసి దగ్గరుండి మరమ్మత్తులు చేయించారు.



09

మహా పత్రిక ఎఫెక్ట్

## కబ్జా గురైన క్రీడా ప్రాంగణాన్ని స్వాధీనం చేసుకున్న అధికారులు

'క్రీడా ప్రాంగణం కబ్జా'అని మహా పత్రికలో ఆదివారం ప్రచురితమైన వార్తకు అధికారులు స్పందించారు. దుమ్ముగూడెం మండల పరిది లోని ప్రగల్లపల్లి పంచాయతీ బైరాగుల పాడు గ్రామ చివరలో 1/2 సర్వేనెంబర్ చెందిన ప్రభుత్వ భూమి క్రీడా ప్రాంగణం కొరకు రెవెన్యూ అధికారులు 1 ఎకరం భూమిని పంచాయ తీరాజ్ అధికారులకు కేటాయించారు.



08

## వృద్ధులకు , వితంతువులకు నిత్యావసరాలు పంపిణీ చేసిన పాయం

మణుగూరు గ్రేస్ సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో.. వృద్ధులకు , వితంతువులకు ఉచిత బట్టలు, నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సమితి సింగారం సర్పంచ్ మాధవరావు, గ్రామపంచాయతీ ఉప సర్పంచ్ గాండ్ల సురేష్ తదితరులు పాల్గొన్నారు.



# సంక్రాంతి వచ్చిందే.. తుమ్మెదా

## ముగ్గుల పోటీలతో మహిళల్లో ప్రతిభ అద్భుతం

| రెవెన్యూ శాఖ మంత్రి పొంగిలేటి, ఎంపీ రఘురామిరెడ్డి | గూడెంలో సంక్రాంతి కళ | విజేతలకు బహుమతులు అందజేసిన మంత్రి పొంగులేటి, ఎంపీ రఘురాం రెడ్డి |
|---|---|---|

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, మహా



650 మంది మహిళలు, యువతులు రంగురంగుల రంగవల్లులతో ప్రకాశం స్టేడియంలో ఇంద్రధనస్సులా మార్చేశారు. ఈ పోటీలో ప్రతిభ కనబరిచిన విజేతలకు తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మా ణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి చేతుల మీదుగా నగదు బహుమతులను అందజేశారు.

చుక్కలన్నీ నేలకు దిగి అందాల హరివిల్లును ఆవిష్కరించాయి. అతివల చేతినుంచి జారిన రంగవల్లులు కనువిందు చేశాయి. ముత్యాల ముగ్గులతో సంక్రాంతి పండుగ వాతావ రణం నెలకొంది. ముగ్గులపై ఆసక్తి, పోటీతత్వం ఉన్న మహిళలు తమ ప్రతిభ చూపేందుకు మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ముగ్గుల పోటీలకు కొత్తగూడెం కార్పొరేషన్ నుండి మహిళలు, యువతులు తరలివచ్చారు.

07

FOLLOW: @ANNTELUGU
13-1-2026
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు

## నేటి యువతకు స్వామి వివేకానంద ఆదర్శం



**నేలకొండపల్లి, మహా:** నేటి యువతకు స్వామి వివేకానంద జీవితం ఆదర్శమని బీజేపీ మండల అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ పేర్కొన్నారు. మండలం లోని చెరువుమాదారం లో సోమవారం స్వామి వివేకానంద జయంతి ని ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్ర పటం కు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు... ఆయన దేశభక్తి, సేవా గుణం ను ప్రతీ ఒక్కరూ అలవర్చుకోవాలని సూచించారు. ఆయన బోధనలు నేటి యువత లో అనేక మార్పులు వచ్చాయని అన్నారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని అన్నారు. యువత సమాజంలో గుర్తింపు పొందేందుకు మంచి మార్గంలో నడవాలని సూచించారు. ఈ కార్యక్రమం లో మండల ప్రధాన కార్యదర్శి మల్లెబోయిన గోవిందరావు, ప్రచార కార్యదర్శి సూరేపల్లి జ్ఞానరత్నం, మండల నాయకులు గెల్లా చక్రపాణి, సయ్యద్ మోహినుద్దీన్, కొండా హర్షవర్ధన్, గెల్లా నాగసాయి, జెల్లా సురేష్, కొదమగుండ్ల స్వామిదాసు, కందరబోయిన గోపి పాల్గొన్నారు.

## పేదల ఇళ్లలో వెలుగులు అందించేందుకు గృహాజ్యోతి



**నేలకొండపల్లి, మహా:** పేదల ఇళ్లలో వెలుగులు నింపేందుకు తెలంగాణ ప్రభుత్వం గృహా జ్యోతి పథకం ను ప్రవేశపెట్టినట్లు నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు పేర్కొన్నారు. మండలం లోని కొత్తకొత్తూరు లో వల్లాల కవిత అనే లబ్దిదారులకు ఉచిత విద్యుత్ మంజూరు పత్రం ను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు....ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ పేదలకు ఉచిత విద్యుత్ ను అందిస్తున్నట్లు తెలిపారు. రైతు సంక్షేమం పట్ల ప్రభుత్వం కు ఉన్న దృడమైన నిబద్ధత కు స్పష్టమైన నిదర్శమని అన్నారు. వ్యవసాయ రంగం ను మరింత బలోపేతం చేసేందుకు అనేక చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ప్రతీ ఇంటా వెలుగులు నింపాలనే లక్ష్యంతోనే ప్రభుత్వం ఉచిత విద్యుత్ ను అందిస్తున్నట్లుతెలిపారు.మంత్రి శ్రీనివాసరెడ్డి చొరవ తో పాలేరు లో అభివృద్ధి తో పాటు పలు సంక్షేమ పథకాలు విజయవంతంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మాకోత్ కళావతి, ఉప సర్పంచ్ వల్లాల రాధాకృష్ణ, విద్యుత్ ఏఈ రవి, పంచాయతీ కార్యదర్శి రవి, పైనంపల్లి సోసైటీ మాజీ చైర్మన్ నల్లాని మల్లిఖార్జునావు, సిబ్బంది రమేష్, సతీష్, సురేష్ పాల్గొన్నారు.

## అందుబాటులో రెండువేల బస్తాల యూరియా



**దమ్మపేట ,మహా:** రైతులకు అవసరమైన యూరియా స్థానికంగా ఉన్న కోపరేటివ్ సొసైటీ నందు 2000 బస్తాల యూరియా పంపిణీ కి సిద్దంగా ఉంచామని మండల వ్యవసాయ అధికారి చంద్రశేఖర్ రెడ్డి సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. అవసరమైన మేరకే యూరియా ను రైతులు ఉపయోగించుకోవాలని ఆయన సూచించారు. అదేవిధంగా రైతులందరూ రైతుఫార్మేషన్ ప్రక్రియను పూర్తి చేసుకుంటేనే కేంద్ర ప్రభుత్వం ద్వారా అందుకునే రైతు సంక్షేమ పథకాలను పొందవచ్చని తెలిపారు. ప్రతి రైతువేదిక వద్ద ఏఇఓ లు అందుబాటులో ఉన్నారని ,లేదా మీ సేవా కేంద్రాల వద్ద గాని రైతు లు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని కోరారు. ఏదైనా సందేహాలు ఉంటే పూర్తి స్థాయిలో వ్యవసాయ శాఖ అందుబాటులో ఉంటుందని ,రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## బ్రాహ్మణ మార్క్సిస్టు నేత పుండరీకాక్షయ్య




**దమ్మపేట ,మహా:** సనాతన బ్రాహ్మణ సామాజిక వర్గంలో జన్మించి ,ప్రపంచంలోనే మొట్టమొదటి సారిగా మార్క్సిస్టు జెండాను భుజస్కంధాలపై మోసిన అమరుడు చామర్తి పుండరీకాక్షయ్య అంటూ అతని సేవలను కొనియాడారు. సోమవారం స్థానికంగా ఉన్న సిపిఎం పార్టీ కార్యాలయంలో అమరజీవి పుండరీకాక్షయ్య 30 వ వర్ధంతి వేడుకలు మండల కార్యదర్శి మోరంపూడి శ్రీనివాసరావు అధ్యక్షతన ఘనంగా జరిపారు. పుండరీకాక్షయ్య చిత్రపటానికి ముందుగా మాజీ జిల్లా కమిటీ సభ్యులు దొడ్డా లక్ష్మీ నారాయణ పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మండలంలో మొట్టమొదటి సారిగా మార్క్సిస్టు పార్టీకి కార్యదర్శిగా చేసిన ఘనత పుండరీకాక్షయ్యదేనంటూ , పౌరోహిత్యం ద్వారా సంపాదించిన సొమ్మును నిరుపేదలకు అవలీలగా ఆనాడే ఆయన ఖర్చు చేసేవారని గుర్తుచేశారు. కొప్పుల శ్రీను ,బోగిం నరసింహారావు , శ్రీను, సత్యం పాల్గొన్నారు.

# శర వేగంగా బౌద్ధక్షేత్రం పనులు పూర్తి చేస్తాం



**నేలకొండపల్లి, మహా:** బౌద్ధక్షేత్రం లో జరుగుతున్న పనులను అనుకున్న సమయానికి శర వేగంగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు పురావస్తు శాఖ డిప్యూటీ డైరెక్టర్ రాములు నాయక్ పేర్కొన్నారు. స్థానిక బౌద్ధక్షేత్రం వద్ద జరుగుతున్న పనులను సోమవారం పరిశీలించారు. ఇటీవల పనుల వద్ద బయటపడ్డ మట్టి కుండ ను పరిశీలించి వాటిని బయటకు తీసేందుకు సిబ్బంది కి పలు సూచనలు చేశారు. కుండ లో లభించిన మట్టి ప్రతిమ లను ఇతర వస్తువులను శాఖ ఆధ్వర్యంలో భద్రపరచేందుకు చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు....చరిత్ర కలిగిన బౌద్ధక్షేత్రం వద్ద లభించే వస్తువులను భద్రపరుస్తున్నట్లు తెలిపారు. 'అభివృద్ధిలో భాగంగా జరుగుతున్న పనుల వలన ఎక్కడా కూడ ఆనవాళ్లు కు నష్టం లేకుండా తగిన జాగ్రత్తలతో పనులు చేస్తున్నట్లు తెలిపారు. పురాతనంగా ఉన్నట్లుగానే దొరికిన ఆధారాల మేరకు నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు. సమావేశాలు నిర్వహించేలా ఉన్న ఆనవాళ్లు...యాగశాలలు అన్ని కూడ అదే రూపంలో నిర్మించనున్నట్లు తెలిపారు. గతంలో పని చేసిన వారి సలహాలు కూడ తీసుకుంటామని పేర్కొన్నారు. ఈపనులను మరో నెల రోజులలో పూర్తి చేసేందుకు తగిన ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. మరి కొద్ది రోజులలో మంత్రి శ్రీనివాసరెడ్డి, శాఖ డైరెక్టర్ లు సందర్శించి విధంగా కార్యచరణ ను రూపొందించినట్లు తెలిపారు. వారు పరిశీలన అనంతరం వారి అమోదం మేరకు పనులు "వెంటనే పూర్తి చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంజినీర్ లు నర్సింగ్ నాయర్, శంకర్, సామాజిక కార్యకర్త పసుమర్తి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.




## సంతూర్ వారి సౌజన్యంతో

**నేలకొండపల్లి, మహా:** నెలకొండపల్లి మండల కేంద్రంలోని రావి గూడెం గ్రామంలో సంతూర్ వారి సౌజన్యంతో ఉదయ సాయి ఏజెన్సీ ఆధ్వర్యంలో సత్యసాయి సేవా సమితి సహకారంతో ఈరోజు రాయి గూడెం గ్రామంలో రంగోలి పోటీలు నిర్వహించడం జరిగినది ఈ ముగ్గులపోటీలకు 80 మంది మహిళలు పాల్గొన్నారు మొదటి బహుమతి మరియు ద్వితీయ బహుమతి మరియు తృతీయ బహుమ తులు మరియు కన్సోలేషన్ బహుమతులు ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి సంతూర్ వారి తరఫున బహుమతులు ఇవ్వడం జరిగినది ఈ కార్యక్రమంలో సంతూర్ సోప్స్ డిస్ట్రిబ్యూటర్ మాటూరి సుబ్రహ్మణ్యం మరియు సత్యసాయి సేవా సమితి సభ్యులు మరియు రాయి గూడెం సర్పంచ్ బోయిన వేణు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



# బోసిపోతున్న సంక్రాంతి శోభ

## ఏవి ఆనాటి పండుగ పరిమళాలు...

- గ్రామీణ ప్రాంతాల్లో మోడు బారిన సంక్రాంతి పండుగ.. మచ్చుకైనా కానరాని హరిదాసులు రంగవల్లులు గొబ్బెమ్మలు
- వత్తాలేని పతంగుల విన్యాసాలు... ఎండ మావులుగా మారుతున్న గంగిరెద్దులు సన్నాయి మేళాలు..
- ఎక్కడ చూసినా జంతు హింస కోడిపందాలు జూద క్రీడలు.... సంక్రాంతి కాస్త వ్యాపార పండగ గా. మారిన వైనం

**నెలకొండపల్లి, మహా:** సంక్రాంతి వచ్చింది తుమ్మెద సరదాలు తెచ్చింది తుమ్మెద అనే పాట అందరికీ తెలిసిందే సంక్రాంతి పండుగ భోగి పండ్లతో రంగవల్లుల మధ్య గొబ్బెమ్మలతో కళకళలాడుతుంది సంక్రాంతి పండుగ ముందే హరిదాసుల గానామృతం ఇంటి ముందర రంగవల్లుల గొబ్బెమ్మలు దూడూ బసవన్నలు వారి సన్నాయి మేళాలు కనులు విందుగా ఉండేవి సంక్రాంతి వచ్చిందంటే పిల్లల మొదలుకొని పెద్దల వరకు తమ సొంత గ్రామాలకు తరలి వెళ్లి వారం రోజులు పాటు సాంప్రదాయబద్ధంగా పండుగ జరుపుకునే వారు సంక్రాంతి రోజున నూతన వస్త్రాలు ధరించి భోగి మంటలు వేసుకుని మూడు రోజులు పండుగ జరుపుకుంటారు వాస్తవంగా గతంలో సంక్రాంతి పండుగను నాలుగు రోజులు చేస్తారు భోగి సంక్రాంతి కనుమ మొక్కను మా కలిపి నాలుగు రోజులు చేసేవారు ప్రస్తుతం ఇది కంప్యూటర్ కాలంలో మూడు రోజులకు దిగుమతి అయింది భోగి మకర సంక్రాంతి కనుమ ఇలా జరుపుకునే వారు కానీ ప్రస్తుతం ఎక్కడ చూసినా పండుగ వాతావరణం బోసిపోయింది సంక్రాంతి పేరు పూర్తిగా మారిపోయి సంక్రాంతి కాస్త క్యాసినో కోడిపందాల వండుగగా మారిపోయింది సంక్రాంతి రోజు పిండి వంటలు వండుకుని అరిసెలు పూర్ణాలు ఇలా ఎన్నో పిండి వంటలు వండుకునేవారు ప్రస్తుతం పిండి వంటలు కాస్త స్వీట్ షాపుల్లో తీసుకొచ్చి మ..మ అనిపిస్తున్నారు వాస్తవంగా సంక్రాంతి పండుగ అంటే సూర్యుడు ఏడాది మొత్తం 12 రాసుల్లో సంచరిస్తాడు కానీ ఈ పండుగ సమయంలో తన దిశను మార్చుకొని ధను రాశిలో ఉన్నటువంటి సూర్యుడు మకర రాశిలోకి ప్రవేశిస్తాడు దాన్నే మకర సంక్రమణం లేదా మకర సంక్రాంతిగా పిలుస్తారు అలాంటి విశిష్టత ఈ మకర సంక్రాంతికి ఉంది అలాంటి శాస్త్రీయమైన పండుగ ఇది కనుకనే చలికాలం కనుక చలి వంటలు వేసుకొని చలి కాగటం చేస్తుంటారు. ఈ సమయంలో రైతులకు తమ ధాన్యం ఇంటికి వస్తుంది రైతులు మోములు కళకళలాడుతుంటాయి కనుకనే ఈ పండుగ సంతోషంగా జరుగుతుంది. ఇక ఇంటి ముందర రంగవల్లులో గొబ్బెమ్మలు పెడుతుంటారు దీనికి చాలా విశిష్టత ఉన్నది గతంలో ఎక్కువ శాతం పెళ్ళి కానీ అమ్మాయిలు రంగవల్లులు వేసి ఇంటి ముందు గొబ్బెమ్మలు పెడుతుంటారు సంపదల దేవత అయిన శ్రీ లక్ష్మీదేవి తెల్లవారుజామున ప్రతి ఇంటికి వచ్చి వారిని ఆశీర్వదిస్తుంది అనేది నమ్మకం ఎవరి ముగ్గు బాగా ఉంటే వారికి మంచి భర్త వస్తాడని వారిని అమ్మవారు ఆశీర్వదిస్తుందని చెప్పుకునేవారు అలాంటి నమ్మకాలన్నీ ప్రస్తుతం అపనమ్మకాలయ్యాయి ఈ నేపథ్యంలో సంక్రాంతి పండుగ కాస్త వ్యాపార పండగ గా మరి కోడి పందాలకు క్యాసినో వ్యాపారాలకు నెలవుగా మారాయి ఈ తరం పిల్లలకు గతకాలపు గుర్తులు ఏమీ తెలియని పరిస్థితి ప్రస్తుతం ల్యాప్టాప్ సెల్ ఫోన్ మాత్రమే పిల్లలకు తెలుస్తాయి అలా కాకుండా తమ తల్లిదండ్రులు కూడా సంక్రాంతి విశిష్టతను పిల్లలకు తెలియజేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది ఇప్పుడున్న పిల్లలకు ఎద్దుల బండి కానీ గొబ్బెమ్మ కానీ రంగవల్లులు భోగి మంటలు హరిదాసులు డుడు బసవన్నలు సన్నాయి మేళాలు ఇలాంటివి ఏమీ పిల్లలకు తెలియదు ఈ నేపథ్యంలో తెలుగు సంస్కృతి సాంప్రదాయాలకు నెలవు అయినటువంటి సంక్రాంతి పండుగను ప్రతి ఒక్కరూ శాస్త్రోక్తంగా జరుపుకునే విధంగా ఉండాలని ఇలాంటి పండగ వాతావరణం లో మూగ జంతువులను బ్రతికుండగానే కత్తులతో కొట్లాడుకునే విధంగా చేసి అవి మరణిస్తుంటే మనం ఆనందపడటం అలా కాకుండా శాస్త్రీయంగా సంక్రాంతి పండుగ అందరూ జరుపుకునే విధంగా ఉండాలని అందరం ఆశిద్దాం..



## నేడు సెంట్రల్ లైటింగ్‌ను పారంబించనున్న మంత్రి పొంగులేటి

**దమ్మపేట ,మహా:** మండల కేంద్రంలో క్రొత్తవెలుగులు ప్రకాశించే రోజు రానే వచ్చింది. నేడు రెవిన్యూ ,గృహ నిర్మాణ శాఖామంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సెంట్రల్ లైటింగ్ ను ప్రారంభించనున్నారు. పంచాయతీ ఎన్నికల్లో అశ్వారావుపేట శాసన సభ్యులు జారే ఆదినారాయణ వాగ్ధానం చేసిన మేరకు సంక్రాంతి నాటికి సెంట్రల్ లైటింగ్ పనులను పూర్తి చేసి నూతన సర్పంచ్ అయాంలోనే ప్రారంభిస్తామని ఇచ్చిన మాట మేరకు నేడు ప్రారంభానికి నోచుకోవడం గొప్ప విశేషం గా చెప్పవచ్చు. దాదాపుగా ఐదున్నర కోట్లతో ఏర్పాటు చేసిన సెంట్రల్ లైటింగ్ పనులు 90శాతం పూర్తికావచ్చాయి. ఈ ప్రారంభం కార్యక్రమానికి స్థానిక శాసనసభ్యులు జారే ఆదినారాయణ తో పాటు ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాంరెడ్డి ,ఐడిసి రాష్ట్ర చైర్మన్ మువ్వా విజయ్ బాబు తదితరులు పాల్గొననున్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు ,కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని మండల కాంగ్రెస్ అద్యక్షుడు మద్దిశెట్టి సత్యప్రసాద్ ,పట్టణ అద్యక్షుడు చిన్నశెట్టి చిట్టిబాబు ,సర్పంచ్ పగడాల రమాదేవి రాంబాబు లు కోరారు.



## నేటి యువతకు వివేకానందుని జీవితం ఆదర్శం

**పినపాక ,మహా:** నేటి యువతకు వివేకానందుని జీవితం ఆదర్శం అని ఎంపీఓ వెంకటేశ్వరరావు అన్నారు. సోమవారం పినపాక మండలం ఈ బయ్యారంలో గల శ్రీ వివేకానంద ఉచిత లైబ్రరీ కోచింగ్ సెంటర్ వద్ద జరిగిన వివేకానంద జయంతి వేడుకల్లో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. వివేకానంద ఉచిత కోచింగ్ సెంటర్ డైరెక్టర్ శ్రీరామ్ బృహస్పతి తో కలిసి వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ వివేకానందుని జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని యువత ఉన్నత లక్ష్యాలకు చేరుకోవాలని సూచించారు. స్వామి వివేకానంద స్వరం శతాబ్ధం దాటినా నేటికీ ఆ మాటలు యువకుల హృదయంలో ప్రకంపనలు సృష్టిస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ అశోక్, ఉపాధ్యాయులు భద్రయ్య, అనుమాటి వెంకటేశ్వర్లు, రాము, విద్యార్థులు నివేదన్, లతా తదితరులు పాల్గొన్నారు.

## మంచినీటి సమస్యను పరిష్కరించిన సర్పంచ్

### హర్షం వ్యక్తం చేసిన గ్రామస్తులు



**బూర్గంపహాడ్ మహా:** కోయగూడెం గ్రామపంచాయతీ పరిధిలో రహదారి పక్కన ఉన్న ఇళ్లకు గోదావరి నీళ్లు రాకపోవడంతో సర్పంచ్ కుంజా కొండమ్మ దృష్టికి గ్రామస్తులు సోమవారం తీసుకెళ్లారు. తక్షణమే స్పందించిన సర్పంచ్ సెక్రెటరీ శ్రీకాంత్ తో కలిసి దగ్గరుండి మరమ్మత్తులు చేయించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామ పంచాయతీలో తమ దృష్టిలోకి వచ్చిన ప్రతి సమస్యను పరిష్కరించేందుకే ప్రజల సంక్షేమం కోసమే ఎక్కువ ప్రాధాన్యతను ఇస్తానని ఆమె అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు గ్రామపంచాయతీ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తానని తెలిపారు. గ్రామపంచాయతీలోని కనీస మౌలిక వసతుల ఏర్పాటుకు ప్రభుత్వ అందించే నిధులతో పాటు ఐటీసీ ద్వారా సిఎస్ఆర్ ఫండ్ అవసరమైన అభివృద్ధి పనులకు కేటాయించే విధంగా ఐటిసి సహకారం కూడా తీసుకుందామని పేర్కొన్నారు. కాగా నీటి కొరత సమస్య తీరడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

## ప్రజల అభీష్టం మేరకే అభివృద్ధి పనులకు శ్రీకారం

**బూర్గంపహాడ్ మహా:** ప్రజల అభీష్టం మేరకే బూర్గంపాడు గ్రామ పం చాయతీలో అభివృద్ధి పనులకు శ్రీకారం చుడు తున్నట్లు బూర్గంపాడు గ్రామపంచాయతీ సర్పంచ్ మందా నాగరాజు అన్నారు. సోమవా రం పంచాయతీ పరిధిలోని రామాలయం పరి ధిలోని వార్డులో అభివృద్ధి పనులను ప్రారం భించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మందా నా గరాజు మాట్లాడుతూ పంచాయితీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు ప్రణాళిక బద్దంగా ముందుకు సాగుతామని ఆయన తెలిపారు. వార్డులో నెలకొన్న సమస్యలు పరిష్కరించ బడినప్పుడే అన్ని సమస్యలకు పరిష్కారం దొ రుకుతుందని ఆయన అన్నారు. తద్వారా గ్రామపంచాయతీ అభివృద్ధి చెందుతుందని ఆ యన పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో ప్ర జలకు ఇచ్చిన హామీలను దశలవారీగా నెర వేరుస్తామని ఆయన తెలిపారు. ప్రతి వార్డుల్లో ప్రతి సోమవారం నెలకొన్న సమస్యల ను తెలు సుకుని వాటిని పరిష్కరించేందుకు పాలకమం డలి కృషి చేస్తుందని ఆయన తెలిపారు. పిన పాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు సహకారం తో ఈ పంచాయతీని అభివృద్ధి చేస్తామని ఆ యన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జమలారెడ్డి, గ్రామపంచాయతీ ఉప సర్పంచ్ గుండె వెంకన్న, పాలక మండల సభ్యులు రామకృష్ణ, కేసుపాక ప్రవళిక, కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ జిల్లా కన్వీనర్ భజన సతీష్, కాంగ్రెస్ పార్టీ బి-బ్లాక్ కన్వీనర్ బర్ల నాగమణి, కాంగ్రెస్ పార్టీ నాయకులు భజన ప్రసాద్ కుమార్, పాషా, పుట్టి లక్ష్మీనారాయణ గ్రామపంచాయతీ సి బ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.





# యువత మత్తు పదార్థాలకు బానిస కావొద్దు

**మహా దుమ్ముగూడెం:** యువత పదార్థాలకు బానిసై తమ బంగారు భవిష్యత్తుని నాశనం చేసుకోవద్దని ఏజెన్సీ ప్రాంతంలో క్రీడాకారులు క్రీడలలో రాణిస్తే వారికి బంగారు భవిష్యత్తు దొరుకుతుందని పర్ణశాల గ్రామపంచాయతీ సర్పంచ్ వాగే ఖాదర్ బాబు అన్నారు. పర్ణశాల గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో సీత సీతానగరం లో నిర్వహిస్తున్న పూణెం శ్రీనివాసరావు మెమోరియల్ వాలీబాల్ టోర్నమెంట్ ని మాజీ సర్పంచ్ కొమరం దామోదర్ రావు, కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు తెల్లం హరికృష్ణతో కలిసి ఆయన ప్రారంభించారు. అనంతరం జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ... ఏజెన్సీ ప్రాంతంలో నైపుణ్యం గల క్రీడాకారులకు కొదవలేదని గ్రామ మండల జిల్లా స్థాయి వేదికలలో తమ ప్రతిభను కనబరిస్తే మంచి క్రీడాకారులుగా ఎదుగుతారని ఆకాంక్షించారు. మాజీ సర్పంచ్ కొమరం దామోదర్ రావు మాట్లాడుతూ.. ఏజెన్సీ ప్రాంతంలో కూడా మత్తు పదార్థాల వినియోగం చాప కింద నీరుల విస్తరించిందని దీన్ని నిర్వహించకపోతే భవిష్యత్తు అందాకారమేనని ఇప్పటికైనా యువత మేలుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ వాగే. శ్రీధర్, కాంగ్రెస్ పార్టీ స్టేట్ కోఆర్డినేటర్ తెల్లం నరేష్ వార్డు సభ్యులు సకినం సతీష్, వాగే అల్లేష్, మాజీ ఉపసర్పంచ్ సోయం నరసింహారావు, బి.ఎస్.పి మండల కన్వీనర్ కొప్పుల నారాయణ, రేషన్ షాప్ డీలర్ల మండల అధ్యక్షులు కొమరం ముత్తయ్య, ఉపాధ్యాయులు వాగే గంగరాజు,తుష్టి విజయలక్ష్మి తెల్లని శ్రీను, తుష్టి కామరాజు, సోయం. లక్ష్మీనర్సు, కొప్పుల. సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన సర్పంచుకు సన్మానం





**మహా, దుమ్ముగూడెం:** మండల పరిధిలోనే అచ్యుతాపురం గ్రామానికి చెందిన మిచ్చా రామకృష్ణ గత 33 సంవత్సరాలుగా విశాఖపట్నంలోని స్టీల్ ప్లాంట్ నందు జనరల్ ఫోర్ మెన్ గా పనిచేస్తూ పదవీ విరమణ పొందారు. ఆ సందర్భంగా సొంత గ్రామం లోని అచ్యుతాపురం ఉద్యోగులు, యూత్ కమిటీ ఆధ్వర్యంలో సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా పలువురు గ్రామ పెద్దలు, బంధువులు, యువత ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఎక్కడో విశాఖపట్నంలో ఉంటున్నప్పటికీ తన స్వగ్రామం పైన ఉన్న మమకారంతో ప్రతి సందర్భంలో గ్రామాన్ని సందర్శించడం, యువతతో మమేకమై తగు సలహాలు ఇవ్వడం చేసేవారు. ఈ సందర్భంగా గ్రామస్థులు సన్మానించడం ఎంతో సంతోషమని రామకృష్ణ , సతీమణి జయ లక్ష్మి, కుమార్తెలు సింధు,బిందు, అల్లుడు మనోజ్ అన్నారు. అనంతరం అచ్యుతాపురం గ్రామపంచాయతీకి నూతనంగా ఎన్నుకోబడిన గ్రామ సర్పంచ్ కుర్సం రవి, ఉప సర్పంచ్ సోములు వార్డు సభ్యులను మర్యాదపూర్వకంగా యూత్,ఉద్యోగస్తుల కమిటీ సన్మానించారు. ఈ కార్యక్రమానికి సోయం కృష్ణ గట్టుపల్లి కృష్ణ,గట్టుపల్లి నాగేశ్వరరావు, గట్టుపల్లి లింగరాజు,మిచ్చ వెంకటేశ్వరరావు, గట్టుపల్లి రాంప్రసాద్, గట్టుపల్లి శేషగిరిరావు, పూర్ణచంద్రరావు ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సోయం కామరాజు, యూత్ కమిటీ సభ్యులు మిచ్చా దుర్గారావు, యేసు ,గట్టుపల్లి శ్రీను ,రాజు, నాగమణి తదితరులు పాల్గొన్నారు.



# పంచాయతీల అభివృద్ధిలో సర్పంచులదే కీలకపాత్ర

## శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు

**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, మహా:** దేశ అభివృద్ధి పంచాయితీ అభివృద్ధిలో కీలక పాత్ర సర్పంచ్ సర్పంచులదేనని కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. సోమవారం స్థానిక కొత్తగూడెం క్లబ్లో గిరిజన లంబాడి సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ జి.ఎల్.ఎస్ జెఏసి ఆధ్వర్యంలో ఘనంగా గిరిజన లంబాడి సర్పంచ్-ఉప సర్పంచ్ ల సన్మాన మహెూత్సవ అభినందన సభ చైర్మన్ ఇస్లావత్ లక్ష్మణ్ నాయక్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు పాల్గొని మాట్లాడుతూ నూతన సర్పంచులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసి సర్పంచులు తండాల అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. దేశ సమాగ్రాభివృద్ధిలో కీలక పాత్ర పోషించి గ్రామపంచాయతీలో పాలుపంచుకోవాలని ప్రతి సమస్యను దగ్గరుండి సమస్య పరిష్కరించేలా చొరవ తీసుకోవాలన్నారు. జాక్ చైర్మన్ ఇస్లావత్ లక్ష్మణ్ నాయక్ మాట్లాడుతూ తండా పంచాయితీని తండా అభివృద్ధి బోర్డుగా ఏర్పాటు చేయాలని తండా పంచాయితీని రెవిన్యూ పంచాయితీగా గుర్తించాలని అన్నారు. పంచాయతీలోని యువత గంజాయికి బానిస కాకుండా చూడాలని గంజాయి మహమ్మారిని తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి షాబీర్ పాషా, ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు గూగులోతు రాజేష్ నాయక్, జాక్ సెక్రటరీ జనరల్ రమేష్, న్యాయవాది బానోత్ రమేష్ నాయక్, వైస్ చైర్మన్ లు లావుడియా ప్రసాద్ నాయక్, మాలోత్ విగ్నేష్ నాయక్, లాకావత్ వెంకటేశ్వర్లు, బట్టు జుంకీలాల్ నాయక్, బోడా లాలు నాయక్, గూగులోతు కృష్ణ నాయక్, భూక్యా వెంకట్ నాయక్, హథీరాం నాయక్, జీ.శ్రీనివాస్ నాయక్, జేఏసీ అధికార ప్రతినిధిలు రవి రాథోడ్, లావూరి శ్రీనివాస్ నాయక్, చుంచుపల్లి మండలం మాజీ ఎంపీపీ బాదావత్ శాంతి బాయి, బాదావత్ సీతారాం, ధరావత్ ప్రేమ్ చంద్ నాయక్ నాయక్, జి ఎల్ ఎస్ జేఏసీ కోశాధికారి మంగీలాల్ నాయక్, జనరల్ సెక్రటరీ మోహన్ నాయక్, గూగులోతూ దేవిలాల్ నాయక్, జాక్ ప్రధాన కార్యదర్శులు నువ్వునావత్ రాంబాబు నాయక్, సురేష్ నాయక్, దుర్గాప్రసాద్ నాయక్, నూనావత్ బాలాజీ నాయక్, బర్మావత్ హరి నాయక్, జరుపులా లచ్చు నాయక్, భూక్య లక్ష్మణ్, బిచ్చ నాయక్, నాగేశ్వరరావు పాడియా, ఉపేందర్ నాయక్, జాయింట్ సెక్రటరీలు భూక్యా శ్రీను, భానోత్ సేవ్య నాయక్, బానోతు కిషన్ నాయక్, మాలోత్ బాలు, వంకుడోత్ రమేష్ బాబు, ధరావత్ నాగరాజు నాయక్, ఆర్గనైజింగ్ సెక్రటరీలు శీను నాయక్ బాలు, నాయక్, సక్రూ నాయక్, లావుడియా పూర్ణ నాయక్, శ్రీనివాస్ నాయక్ రాజ్ కుమార్ నాయక్, రాంసింగ్ నాయక్, సురేష్ నాయక్, బాబురావు నాయక్, రూప్ల నాయక్, భట్టు హుస్సేన్ నాయక్, అనిల్ నాయక్, మీడియా సెక్రెటరీ పూర్ణచంద్ర నాయక్, వినోద్, నాగరాజు నాయక్, సురేష్, సుమారు 200 మంది లంబాడి సర్పంచులు ఉపసర్పంచ్లు, వందల మంది లంబాడి ప్రముఖులు పాల్గొన్నారు.



# గొల్లగూడెంలో ప్రారంభమైన పశు వైద్య శిబిరము

**తల్లాడ, మహా:** మండల పరిధిలోని గొల్లగూడెం గ్రామంలో జిల్లా పశు గుణభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పశువైద్య శిబిరాన్ని గ్రామ సర్పంచ్ కోడూరు వీర కృష్ణ ఉమాదేవి, ఉప సర్పంచ్ కృష్ణా నాగలక్ష్మి రుబ్బెన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవంలో భాగంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో పశువులలో వస్తున్న వివిధ రకాల వ్యాధులు ప్రభలం కాకుండా ప్రభుత్వం వారు ఏర్పాటు చేసిన ఈ శిబిరాన్ని గ్రామంలో గేదలున్న వారందరూ కూడా వినియోగించుకోవలసిందిగా తెలియజేశారు, అదేవిధంగా పోషక లోపు ఉన్న గేదెలకు వివిధ రకాల మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పశు వైద్యులు డాక్టర్ అనాస్ మందాని, జే ఓ నాగరాజు, సిహెచ్ఓ చుక్కారావు, సూపర్వైజర్ శివకృష్ణ, గోపాల్ మిత్ర సత్యనారాయణ, రమేష్, వెంకటేశ్వర్లు, వార్డ్ మెంబరు దుర్గారావు, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు ఇసనపెల్లి వీరయ్య, తదితరులు పాల్గొన్నారు.

# లారీ డ్రైవర్లకు రోడ్డు భద్రత అవగాహన సదస్సు

**బూర్గంపహాడ్ మహా:** బూర్గంపహాడ్ మండలం లక్ష్మీపురం ఉడ్ యార్డ్లో భద్రాచలం రవాణా శాఖ ఆధ్వర్యంలో సోమవారం నాడు లారీ డ్రైవర్లకు రోడ్డు భద్రతపై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భద్రాచలం రవాణా శాఖ మోటార్ వెహికిల్స్ ఇన్స్పెక్టర్ సంగం వెంకట పుల్లయ్య మాట్లాడుతూ లారీ డ్రైవర్లు సుదూర ప్రాంతాలకు గంటలు, రోజులు తరబడి నిరంతరంగా డ్రైవింగ్ చేయడం వలన రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని తెలిపారు. సాధారణంగా రోడ్డు ప్రమాదాలలో లారీ డ్రైవర్లు ప్రాణాలు కోల్పోవడం అరుదైనప్పటికీ, పాదచారులు, సైక్లిస్టులు, ద్విచక్ర వాహనదారులు, ఆటోలు, నాలుగు చక్రాల వాహనాలలో ప్రయాణించే డ్రైవర్లు మరియు ప్రయాణికులు ఎంతోమంది విలువైన ప్రాణాలు కోల్పోతున్నారనే విషయాన్ని గుర్తు చేశారు. అందువల్ల హెవీ వాహనాల డ్రైవర్లు తప్పనిసరిగా రోడ్డు భద్రతా మరియు ట్రాఫిక్ నియమాలను కట్టుబాటుగా పాటించాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. అదేవిధంగా, డ్యూటీ అనంతరం లారీ డ్రైవర్లు కూడా సాధారణ ప్రజల మాదిరిగానే పాదచారులు, ద్విచక్ర వాహనదారులు, కార్ డ్రైవర్లుగా మారుతారని, అప్పుడు కూడా అదే విధంగా ట్రాఫిక్ నియమాలను పాటించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిదేనని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అసిస్టెంట్ మోటార్ వెహికిల్స్ ఇన్స్పెక్టర్లు ఫారూక్ మరియు రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూడ్రైవర్లు తమ వ్యక్తిగత అలవాట్లు, ఆరోగ్యంపై తగిన జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా రోడ్డు ప్రమాదాలను చాలా వరకు నివారించవచ్చని అవగాహన కల్పించారు. ఈ అవగాహన సదస్సులో కానిస్టేబుల్ ప్రవీణ్, సిబ్బంది భీముడుతో పాటు సుమారు 80 మంది లారీ డ్రైవర్లు పాల్గొన్నారు.

మహా పత్రిక
ANN తెలుగు



# మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ సత్తా చాటాలి



**భద్రాద్రి బ్యూరో, మహా:** రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో ప్రతి బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త సైనికుడి వలె పనిచేసి పార్టీని గెలిపించుకోవడం ద్వారా సత్తా చాటాలని రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర పిలుపునిచ్చారు. సోమవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం లో నూతన సంవత్సర క్యాలెండరు, డైరీని ఆయన ఆవిష్కరిం చారు. అనంతరం జరిగిన సభలో పార్టీ శ్రేణులను ఉద్దేశించి ఎంపీ మాట్లాడారు. పార్టీ గుర్తు లేకుండా జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో ప్రజలు బీఆర్ఎస్ పార్టీకి బ్రహ్మరథం పట్టారని కారు గుర్తుతో జరిగే రేపటి మున్సిపల్ ఎన్నికల్లో అంతకు మించిన ఫలితాలు వస్తాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. అదే క్రమంలో పార్టీ కార్యకర్తలు కూడా శక్తి వంచన లేకుండా కృషి చేసి బీఆర్ఎస్ పార్టీని గెలిపించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా పార్టీ అధ్యక్షుడు రేగా కాంతారావు, మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు, సీనియర్ నాయకుడు దిండిగల రాజేందర్, మాజీ మున్సిపల్ చైర్మన్ కాపు సీతాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



# సంక్రాంతి వచ్చిందే.. తుమ్మెదా

## ముగ్గుల పోటీలతో మహిళల్లో ప్రతిభ అద్భుతం

**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, మహా:** చుక్కలన్నీ నేలకు దిగి అందాల హరివిల్లును ఆవిష్కరించాయి. అతివల చేతినుంచి జారిన రంగవల్లులు కనువిందు చేశాయి. ముత్యాల ముగ్గులతో సంక్రాంతి పండుగ వాతావరణం నెలకొంది. ముగ్గులపై ఆసక్తి, పోటీతత్వం ఉన్న మహిళలు తమ ప్రతిభ చూపేందుకు మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ముగ్గుల పోటీలకు కొత్తగూడెం కార్పొరేషన్ నుండి మహిళలు, యువతులు తరలివచ్చారు. సోమవారం నిర్వహించిన ముగ్గుల పోటీల్లో పాల్గొన్న దాదాపు 650 మంది మహిళలు, యువతులు రంగురంగుల రంగవల్లులతో ప్రకాశం స్టేడియంలో ఇంద్రధనస్సులా మార్చేశారు. ఈ పోటీలో ప్రతిభ కనబరిచిన విజేతలకు తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి చేతుల మీదుగా నగదు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొత్తగూడెంతో తన అనుబంధం బలమైందని, దీన్ని ఎవరు విడదీయలేరన్నారు. సంక్రాంతి ముగ్గుల పోటీల్లో పాల్గొన్న ఆడబిడ్డలందరికీ భోగి, సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజా ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ, అభివృద్ధి పథకాల విశిష్టతను ముగ్గుల రూపంలో వేసి చూపించిన ఆడబిడ్డలకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు ఆళ్ల మురళి, తూము చౌదరి, ఊకంటి గోపాల్ రావు, నాగేంద్ర త్రివేది, మాజీ జెడ్పీ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు చీకటి కార్తీక్, గడిపల్లి కవిత, రైల్వే బోర్డు సభ్యులు శ్రీనివాస్ రెడ్డి, టెలికామ్ బోర్డు సభ్యులు బోదాస్ కనకరాజు, మాజీ కౌన్సిలర్స్, మహిళా కాంగ్రెస్ నాయకురాళ్లు, మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.
















మహా పత్రిక

ANN తెలుగు



# వృద్ధులకు , వితంతువులకు నిత్యావసరాలు పంపిణీ చేసిన పాయం



మణుగూరు,

మహా: మణుగూరు గ్రేస్ సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో.. వృద్ధులకు , వితంతువులకు ఉచిత బట్టలు, నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సమితి సింగారం సర్పంచ్ మాధవరావు, గ్రామపంచాయతీ ఉప సర్పంచ్ గాండ్ల సురేష్ తదితరులు పాల్గొన్నారుళా కాంగ్రెస్ నాయకురాళ్లు, మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





# కబ్జా గురైన క్రీడా ప్రాంగణాన్ని స్వాధీనం చేసుకున్న అధికారులు

**మహా దుమ్ముగూడెం:** 'క్రీడా ప్రాంగణం కబ్జా'అని మహా పత్రిక లో ఆదివారం ప్రచురితమైన వార్తకు అధికారులు స్పందించారు. దుమ్ముగూడెం మండల పరిధిలోని ప్రగల్లపల్లి పంచాయతీ బైరాగులపాడు గ్రామ చివరలో 1/2 సర్వేనెంబర్ చెందిన ప్రభుత్వ భూమి క్రీడా ప్రాంగణం కొరకు రెవెన్యూ అధికారులు 1 ఎకరం భూమిని పంచాయతీరాజ్ అధికారులకు కేటాయించారు. ఆ ప్రభుత్వ భూమిలో అధికారులు తెలంగాణ ప్రభుత్వం నిర్మిస్తున్న క్రీడా మైదానంలో లక్ష రూపాయల వ్యయంతో పరికరాలను కూడా ఏర్పాటు చేశారు గత కొంతకాలంగా ఖాళీగా ఉన్నటువంటి ఆ క్రీడా మైదానం మీద కన్నేసిన గిరిజనేతర వ్యక్తి అధికారులను హెచ్చరించిన క్రీడామైదాన క్లబ్జా చేసి వరి పొలం వేసి పంట కూడా పండించుకొని మరల రెండో పంట కొరకు సిద్ధంగా ఉండగా ఆదివారం ' మహా పత్రిక' కథనంతో స్పందించిన అధికారులు సంఘటన స్థలానికి పరిశీలించి సంబంధిత వ్యక్తిని హెచ్చరించారు.ఆ వ్యక్తి ఈ ఎకరం భూమిని తను ఎప్పుడో ప్రభుత్వానికి అందించాలని అనగా రెవిన్యూ ఆర్ ఐ వెంకటేశ్వర్లు క్రీడామైదానికి ఇచ్చిన భూమిని మరల ఎందుకు ఆక్రమించుకొని పంట వేసుకున్నావని అధికారులు ఏమి అనరు చూడరు అనుకున్నావా అని హా వ్యక్తి పై మండిపడ్డారు మరల క్రీడా మైదానం కొరకు ఏర్పాటు చేసిన భూమిని ఆక్రమిస్తే కేసు నమోదు చేస్తామని అన్నారు. సర్వేయర్ తో మళ్లీ హద్దులు ఏర్పాటు చేసి గ్రామపంచాయతీ అధికారులకు భూమిని అందించారు.ఈ సందర్భంగా ప్రగల్లపల్లి గ్రామపంచాయతీ ప్రజలు, యువత కబ్జా గురైన క్రీడా మైదానం తిరిగి రావడంతో ' మహా పత్రిక' కు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ కల్లూరి వెంకటేశ్వర్లు, జిపిఓ చంద్రశేఖర్, పంచాయతీ కార్యదర్శి రాజేశ్వరి, సర్పంచ్ తుర్రం నవీన్, సర్వేయర్ నవ్య, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**మహా పత్రిక ఎఫెక్ట్**

